క్లుప్తంగా

శ్రీకాంతచారికి ఘన నివాళి



శ్రీకాంతచారి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు శ్రీకాంతచారి జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక బస్టాండ్ సమీపంలోని శ్రీకాంతచారి చౌక్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నీట మునిగిన పంటల పరిశీలన



వట్‌పల్లిలో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ శ్రీనివాస్‌రెడ్డి

వట్‌పల్లి(అందోల్): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. ఈ భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ వరద పంట పొలాల మీదుగా ప్రవహించడంతో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో భాగంగానే వరద ఉధృతికి గొర్రెకల్‌లో కల్వర్టు కొట్టుకుపోయింది. ఈ మేరకు శుక్రవారం వ్యవసాయాధికారులు మండలంలోని వట్‌పల్లి, గొర్రెకల్ తదితర గ్రామాల్లో నీట మునిగిన పంటలను పరిశీలించి వివరాలను సేకరించారు.

చెట్లతోనే మానవ మనుగడ



మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ ఎస్‌ఐ రమేష్

జహీరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. టాలీవుడ్ హీరో చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎక్సైజ్ ఎస్‌ఐ రమేష్, చిరంజీవి అభిమానులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు విజయ్, విఠల్‌గౌడ్, రంగయ్యగౌడ్, వీరేందర్, ప్రవీణ్‌పాటిల్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సిల్వర్ మెడల్స్



విద్యార్థులను సత్కరిస్తున్న మాజీ ఎంపీపీ రాంరెడ్డి

మునిపల్లి(అందోల్): పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు మాజీ ఎంపీపీ రాంరెడ్డి విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం మండలంలోని తాటిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2024–25 ఏడాదిలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను రాయికోడ్ మార్కెట్ డైరెక్టర్ మైపాల్ సిల్వర్ మెడల్స్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెంటయ్య, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైపాల్, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసభ్యకర పోస్టు..

ఎస్‌ఐకి ఫిర్యాదు



ఎస్‌ఐకి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

రాయికోడ్(అందోల్): మండల కేంద్రానికి చెందిన వాట్సప్ గ్రూపులో బీజేపీ, నాయకులను అసభ్యకరంగా పోస్టు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు ఎస్‌ఐ చైతన్య కిరణ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సందీప్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజ్ ఆధ్వర్యంలో నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా నాయకులు సంతోష్‌పాటిల్, మహేష్, నర్సింలు ,రాజు, శ్రీనివాస్, మాణిక్, రామ్, విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

సంగారెడ్డి పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా శుక్రవారం ఉత్తమ సేవలకు గానూ ఉద్యోగులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులు వరుసగా.. కుడి నుంచి ఎడమకు..



కవిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, అరుణోదయ చారి నయాబ్ తహసీల్దార్, రాజ మల్లారెడ్డి జూనియర్ అసిస్టెంట్, రవి కుమార్ సీనియర్ అసిస్టెంట్, కృష్ణ చైతన్య సీసీ ఏసీఎల్బీ, మహేష్ జూనియర్ అసిస్టెంట్, అరుణ్ ఆఫీస్ సబార్డినేట్, అభినయ జూనియర్ అసిస్టెంట్, ప్రశాంత్ పీసీ సీసీఎస్



మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అఖిలేష్ రెడ్డి షెడ్యూల్డ్ క్యాస్ట్ డీడీ, సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ఐనేష్, నాయబ్ తహసీల్దార్ మదన్, జూనియర్ అసిస్టెంట్ నజీర్, ప్రభాకర్ సీనియర్ అసిస్టెంట్, సాయి కృష్ణ గిర్దావార్, రాజు గిర్దావార్, సీసీఎస్ సీఐ శివకుమార్, రమేష్ డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్



షరీఫ్ ఖాన్ ఎంటీ సెక్షన్, మోహన్ పీసీ సీసీఎస్, సలీం పీసీ సీసీఎస్, రమేష్ హెచ్సీ డీఎస్బీ, సంజీవ్ హెచ్‌సీ ఐటీ సెల్, ప్రభాకర్ కంప్యూటర్ ఆపరేటర్, యూనస్ వాచ్మెన్ యూత్ ఆఫీస్, ఆసిఫ్ ఉర్దూ ఆఫీసర్, కృష్ణ మోహన్ పీఎస్ఓ, మల్లేశం డ్రైవర్.



భిక్షపతి ఆఫీస్ సబార్డినేట్, ఖదీర్ పాష ఆఫీస్ సబార్డినేట్, ఖదీర్ డ్రైవర్, అశోక్ డ్రైవర్, లక్ష్మణ్ ఆఫీస్ సబార్డినేట్, ఎంఏ రెహమాన్ సిద్దికి స్విమ్మర్, గంగా కాశీనాథ్ వ్యాఖ్యాత, బక్కన్న డీసీఆర్బీఎస్ఐ, సాయిలు పీసీ డీసీఆర్బీ, కిషోర్ పీసీ ట్రాఫిక్.

జెండాకు వందనం

- ఘనంగా 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు
- వాడవాడల మువ్వన్నెల రెపరెపలు
- ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలో మువ్వన్నెల జెండా వాడవాడల రెపరెపలాడింది. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని ఆయా మండలాలు, గ్రామాలు, వివిధ పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, ఉపాధ్యాయులు మూడు రంగుల జెండాను ఎగురవేసి జెండా వందనం నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం జాతీయ జెండాలతో విద్యార్థులు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

– సంగారెడ్డి



నారాయణఖేడ్: గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్



వట్‌పల్లి: భరతమాత, తెలంగాణ తల్లి, సమరయోధుల వేషధారణలో చిన్నారులు



పటాన్‌చెరు: 79 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి



సంగారెడ్డి క్యాంపు కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట పోలీస్‌స్టేషన్‌లో..



రాయికోడ్: వేడుకల్లో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



రామచంద్రాపురంలోని జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నారాయణఖేడ్: జెండా ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ ఉమాహారతి

సేవలకు పురస్కారం అందజేత



మంత్రి దామోదర చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కంది ఎంపీఓ మహేందర్ రెడ్డి



అవార్డు అందుకుంటున్న సివిల్ కానిస్టేబుల్ ఫిరంగి రవీందర్

కంది(సంగారెడ్డి): ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా మహేందర్ రెడ్డి ఎంపికయ్యారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉత్తమ ఉద్యోగులకు శుక్రవారం మంత్రి దామోదర నరసింహ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ క్రమంలో కంది మండలంలో పారిశుద్ధ్యం, హరితహారం, గ్రామ పంచాయతీల నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గానూ ఎంపీఓ మహేందర్ రెడ్డికి జిల్లాస్థాయి అవార్డు లభించింది. ఈ మేరకు మంత్రి చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే మంత్రి దామోదర చేతుల మీదుగా సివిల్ కానిస్టేబుల్ ఫిరంగి రవీందర్ అవార్డు అందుకున్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణ చేనేత సహకార సంఘం, పద్మశాలి సేవాసమాజం ఆధ్వర్యంలో ఆద్యా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో చేనేత సహకార సంఘం భవనంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 180 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆద్యా ఆస్పత్రి వైద్యులు రవీంద్రనాథ్, అభినవ్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, భరత్, హరీశ్‌రెడ్డి, పట్టణ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్‌పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్, మాజీ కౌన్సిలర్లు శివకుమార్, చీలమల్లన్న, విద్యాసాగర్‌రెడ్డి, జనార్దన్, విశ్వనాథం పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పాఠశాలకు కంప్యూటర్లు బహూకరణ



కంప్యూటర్లు అందజేస్తున్న జాయ్ యాజమాన్యం

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రాథమిక పాఠశాలకు జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం స్వచ్ఛందంగా ఐదు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బాల నరసింహారెడ్డికి ఆ స్కూల్ యాజమాన్యం ప్రసాద్ రెడ్డి, సతీష్ కుమార్‌కు 5 కంప్యూటర్లు, ఏడాదికి ఇంటర్నెట్ సౌకర్యం అందించారు. ఈ మేరకు పేద విద్యార్థులకు డిజిటల్ విద్య అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని హెచ్‌ఎం ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్కూల్ అకాడమీ డైరెక్టర్ స్మిత భోగరాజు, ప్రిన్సిపాల్ దాక్షాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పింఛన్‌లపై తాడోపేడో తేల్చుకుందాం

మంద కృష్ణ మాదిగ

కంగ్టి(నారాయణఖేడ్): అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన పింఛన్ పెంచకుండా అన్నీ వర్గాలను మోసం చేసిన రేవంత్ రెడ్డితో మహాగర్జనలో తాడో పేడో తేల్చుకుందామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. మండలంలోని తడ్కల్‌లో శుక్రవారం నిర్వహించిన మహాగర్జన సన్నాహక సమావేశానికి ఆయన హాజరవ్వగా.. ఎమ్మార్పీఎస్ సభ్యులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సభ్యులు పాల్గొన్నారు.



తడ్కల్‌లో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పటాన్‌చెరు టౌన్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కర్దనూర్ సమీపంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్, నాయకులు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు: కేసు నమోదు

సంగారెడ్డి క్రైమ్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జెండా రోజున మాంసం విక్రయిస్తున్న దుకాణదారులను శుక్రవారం పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలోని గంజి మైదానంలో స్వాతంత్ర దినోత్సవం రోజు కొంతమంది చేపలు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకొని దాడులు చేసినట్లు పట్టణ సీఐ రమేష్ తెలిపారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.

మొసలి కలకలం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని కొల్కూర్ శివారులోని సింగూర్ పరివాహక ప్రాంతంలో శుక్రవారం మొసలి బయటకు వచ్చి కలకలం సృష్టించింది. దీంతో రైతులు, గ్రామస్తులు భయాందోళనకు గురై సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ముఖ్యంగా మత్స్యకారులు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని నల్తూర్‌లో జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను హెటిరో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రవి బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. హెటిరో పరిశ్రమ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఆర్వో ప్లాంట్ అందించిందన్నారు. ఈ మేరకు పరిశ్రమ యాజమాన్యాన్ని అభినందిస్తూ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్థానికులు పరిశ్రమ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టుల పంపిణీ

జహీరాబాద్: పట్టణంలోని పాండురంగ మహాలాలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా సామగ్రి అందజేశారు. ఈ మేరకు ఏబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ విద్యార్థులకు బెల్టులు, టై, స్కూల్ ఐడీ కార్డు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు స్వామిదాస్ పాల్గొన్నారు.

మల్‌చెల్మ జెడ్పీహెచ్ఎస్‌లో..

జహీరాబాద్ టౌన్: మండలంలోని మల్‌చెల్మ జెడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న రజిత, జేసికా విద్యార్థులకు కెనరా బ్యాంక్ మేనేజర్ అరవింద్ రూ. 5 వేల చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అనిత, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు తులసీరాంరాథోడ్ పాల్గొన్నారు. అలాగే మొగుడంపల్లి మండలంలోని ధనసరికి చెందిన లక్ష్మీకాంత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్ కుమార్, ఉపాధ్యాయులు, దాత వినాయక్‌రెడ్డి పాల్గొన్నారు.



టై, బెల్టులు అందజేస్తున్న ఏబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలు అరికట్టే అవకాశం ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. శుక్రవారం మండలంలోని నిజాంపూర్‌కి ఎనిమిది సీసీ కెమెరాలను ఆమె విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీ కెమెరాలతో భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మాణిక్ రావు, మండల అధ్యక్షుడు ఆదిత్య, నాయకులు రాములు, హరీష్, శ్రీకాంత్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు అందజేస్తున్న గోదావరి

పరిహారం చెల్లిస్తేనే భూములు అప్పగిస్తాం

అటవీ అధికారులను అడ్డుకున్న బాధితులు



పనులు అడ్డుకున్న గ్రామస్తులు, బాధితులు

ఝరాసంగం(జహీరాబాద్): భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తేనే భూములు అప్పగిస్తామని భూ బాధితులు అన్నారు. మండల పరిధిలోని ఎల్గోయి గ్రామ శివారులో ఏర్పాటవుతున్న నిమ్జ్ పరిధిలో అటవీ శాఖ అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం బాధితులు అడ్డుకున్నారు. భూ సేకరణలో కొంతమందికి పూర్తి పరిహారం అందలేదన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం రాకపోవడంతో పలువురు కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ విషయంపై కోర్టులో పెండింగ్‌లో ఉండగా.. పనులు ఎలా చేపడుతారని అటవీ అధికారులను నిలదీశారు. పూర్తి పరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలన్నారు.

ఇంద్ర ధనుస్సు కనువిందు

జహీరాబాద్ టౌన్: మండలంలోని రంజోల్ బాబానగర్‌లో శుక్రవారం ఇంద్రధనస్సు కనువిందు చేసింది. వర్షం కురిసిన తర్వాత పచ్చని పొలాల మధ్య ఇంద్ర ధనుస్సు ఆకర్షణీయంగా కనిపించడంతో ప్రకృతి ప్రేమికులు ఆసక్తిగా తిలకించారు.



బాబానగర్ వద్ద కనిపించిన ఇంద్రధనస్సు

ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

సంగారెడ్డి: ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విశ్రాంత అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ అధికారి ఖోల విట్టల్ అన్నారు. శుక్రవారం చౌటకూరు మండలంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల బొమ్మ రెడ్డి గూడెంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ మేరకు ఆయన తల్లిదండ్రులు ఖోల బిక్కీ భాయి, సాలి, హరిచంద్‌ల జ్ఞాపకార్థం ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి భవాని, ఆత్మ కమిటీ డైరెక్టర్ చవాన్ రాములు, రఘునాయక్, రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, మారుతి, బాల్ సింగ్, గ్యాంగ్యా, గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.